

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 578.40 అడుగుల వద్ద ఉంది. ఇది 278.3956 టీఎంసీలకు సమానం.



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 43.9865 టీఎంసీలు. ఎగువ నుంచి 2,000 క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 2200 క్యూసెక్కులు వదులుతున్నారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఒక్క కరోనా పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదు. ఎక్కడా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

ఆరుద్రాయ'నమః



అమరావతి: అమరావతిలోని శ్రీబాల చాముండికా సమేత అమరేశ్వరునికి శుక్రవారం వేకువ జామున మహన్యాస పూర్వక ఏకాదశ రుద్ర అన్నాభిషేకాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత పంచామృతాలతో, ఆ తర్వాత దాతల సహకారంతో సుమారు నాలుగు క్వింటాళ్ళ బియ్యాన్ని అన్నంగా వండి స్వామిని అభిషేకించారు. ఈసందర్భంగా ఈఓ సునీల్‌కుమార్ మాట్లాడుతూ ధనుర్మాసంలో అమరేశ్వరునికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు ఇదని, స్వామి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం రోజున ఈ అన్నాభిషేకాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బాలచాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించిన అనంతరం అభిషేకించిన అన్నాన్ని ప్రసాదంగా భక్తులకు పంపిణీ చేశారు.

త్రికోటేశ్వరుని సన్నిధిలో ఆరుద్రోత్సవం



నరసరావుపేట రూరల్: కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్రోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలను కన్నులపండువగా జరిపారు. గురువారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన అభిషేకాలు శుక్రవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో అభిషేకాల్లో పాల్గొన్నారు. శుక్రవారం పౌర్ణమి కూడా కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించి తరించారు. ఆలయ ఈఓ వేమూరి గోపి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రభుత్వానికి పంట నష్ట నివేదిక

కొరిటెపాడు(గుంటూరు): ఇటీవల సంభవించిన మాండూస్ తుఫాన్ వల్ల గుంటూరు జిల్లాలోని వివిధ మండలాల్లో 6,582.93 హెక్టార్లలో 33 శాతం కంటే ఎక్కువగా పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ, ఉద్యాన శాఖలు నిర్ధారించాయి. వారం క్రితమే పంట నష్ట నమోదు పూర్తయింది. అనంతరం సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల్లో జాబితాలను ఉంచారు. సామాజిక తనిఖీ అనంతరం పంట నష్టం వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్.సుజాత రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. పొన్నూరు, చేబ్రోలు, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, పెదకాకాని, తాడేపల్లి, కాకుమాను మండలాల్లో వరి పంటకు, కాకుమాను, వట్టిచెరుకూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాల్లో మిరపకు, తెనాలి, పెదకాకాని మండలాల్లో మినుము పంటకు మాండూస్ తుఫాన్ వల్ల నష్టం వాటిల్లింది. వరి 4,576.22 హెక్టార్లలో, మిరప 1,864.42 హెక్టార్లలో, మినుము 142.29 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు అధికారులు నిర్ధారించారు. 9,848 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా రూ.9.81 కోట్ల పరిహారం విడుదల చేయాలని ప్రభుత్వానికి నివేదించారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: తెనాలి మార్కెట్ యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ.1,400, గరిష్ట ధర రూ.2,000, మోడల్ ధర రూ.1,700 వరకు పలికింది.

ధాన్యం.. ధనం

- ఊపందుకున్న కొనుగోళ్ళు
- 916 మంది రైతుల నుంచి 6,800 టన్నుల సేకరణ
- ఇప్పటికే రూ.6.36 కోట్లు చెల్లింపు
- 15 రోజుల వ్యవధిలోనే ఖాతాల్లోకి నగదు
- తేమ సమస్యలూ లేవంటున్న అధికారులు
- ప్రభుత్వానికి అమ్మడానికే రైతుల మొగ్గు

రైతుల ఇంట సంతోషాల సిరులు కురుస్తున్నాయి. ధాన్యలక్ష్మి కటాక్షించడంతోపాటు ధర్మప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవడంతో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభించడంతోపాటు ఇతర సదుపాయాలూ ఉండడంతో కర్షకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'ధన్యోహం' అంటూ నినదిస్తున్నారు.



చేబ్రోలు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న జేసీ రాజకుమారి (ఫైల్)

సాక్షి ప్రతినిధి, గుంటూరు: ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల వేగం పుంజుకున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్ముకునేందుకు కర్షకులు ఉత్సాహం చూపిస్తున్నారు. తేమ సమస్యలు లేకపోవడం, గన్నీ బ్యాగులు, రవాణా, లేబర్ చార్జీలు కూడా ప్రభుత్వమే వెంటనే చెలిస్తుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు 916 మంది రైతులు 6,800 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. ఇందులో భాగంగా 535 మంది రైతులకు రూ.6.36 కోట్లు వారి ఖాతాల్లో జమయ్యాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చెల్లింపుల కాలపరిమితిని 21 రోజులుగా నిర్ణయించినా వారం ముందుగానే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది. ఫలితంగా కర్షకుల్లో హర్షం వ్యక్తమవుతోంది. జిల్లాలో 68 వేల హెక్టార్లలో వరి సాగైంది. ఎక్కువగా బీపీటీ రకం సాగు చేశారు. ఈ రకానికి బయట మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. రైతులు సాధారణంగా బయట మిల్లర్లకు అధిక ధరకు వీటిని అమ్ముకోవడం పరిపాటి. ఈసారి వారు 5,000 టన్నులకు పైగా బీపీటీని ప్రభుత్వానికి విక్రయించడంతో సర్కారుపై రైతులకున్న నమ్మకాన్ని తెలియజేస్తోంది.

కీలక భూమిక పోషిస్తున్న ఆర్బీకేలు

గతంలో రైతులు ధాన్యాన్ని విక్రయించే క్రమంలో ఎన్నో వ్యయప్రయాసలు ఉండేవి. అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో ప్రస్తుతం 161 ఆర్బీకేలు ఉన్నాయి. వీటిని ధాన్యం కొనుగోలు కోసం 65 క్లస్టర్లుగా విభజించారు. వీటి ద్వారా రైతులకు విత్తనం నాటిన దగ్గరి నుంచి పంట చేతికొచ్చే వరకు కావాల్సిన పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారు. ధాన్యం విక్రయాలూ చాలా సులభంగా వీటి సాయంతో సాగిపోతున్నాయి. రైతులకు వీలున్నప్పుడే ఆర్బీకేల్లోని నిపుణులైన సిబ్బంది కల్లాల వద్దకు వచ్చి ధాన్యం నమూనాలు పరిశీలిస్తున్నారు. దీంతో రైతుకు భరోసా ఏర్పడుతోంది. ప్రభుత్వం తమ కోసమే ఉందనే నమ్మకం కుదిరింది. ఈ-క్రాప్ బుకింగ్ నమోదు ప్రక్రియలో సాంకేతిక సమస్యలున్నా అధికారులు సరిచేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.

రైతు పక్షపాతి జగన్



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షాన నిలిచిన నాయకుడు. రైతు నష్టపోకూడదు అనే ఆలోచనతో గిట్టుబాటు ధర కల్పిస్తున్నారు. 126 క్వింటాళ్ల ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రానికి విక్రయించాను. నాకు రూ.2.60 లక్షలు వచ్చాయి.

– ముక్కముల అజయ్‌బాబు, రైతు ములుకుదురు

పది రోజుల్లోనే నగదు



రైతు భరోసా కేంద్రానికి 300 క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయించాను. నాకు 10 రోజులలో నగదు వచ్చింది. రూ.6 లక్షల 20వేలు ప్రభుత్వం నేరుగా నా బ్యాంక్ అకౌంట్‌కు జమ చేసింది. ఇది రైతు ప్రభుత్వం. సీఎం జగన్‌కు ధన్యవాదాలు.

–మారుపూడి సుబ్బారావు, రైతు ములుకుదురు

పదిరోజుల్లోనే డబ్బులు పడ్డాయి

ఏడు ఎకరాల్లో బీపీటీ రకం సాగు చేశాను. ఎకరానికి 27 బస్తాల చొప్పున దిగుబడి వచ్చింది. ఒక్కో బస్తా (77 కేజీలు) రూ.1,654కు గ్రామంలోని రైతు భరోసా కేంద్రం-1 ద్వారా విక్రయించాను. పది రోజుల్లోగానే నా నగదు మొత్తం నాకు అందింది. గతంలో ఇలా విక్రయించిన వెంటనే నగదు అందిన దాఖలాలు లేవు.

– నల్లజర్ల వెంకట్రావు, రైతు, కాకుమాను

రైతులకు మంచి జరుగుతోంది

గతంలో ఎప్పుడూ లేని విధంగా గన్నీ బ్యాగులు, లేబర్, రవాణా ఖర్చులు రైతులకు చెల్లించడం విశేషం. ఆర్బీకేల ద్వారా రైతులకు అన్ని విధాలుగా సహకారమందిస్తున్నాం. ధాన్యం డబ్బులు కూడా వారం నుంచి రెండు వారాల్లోనే జమ చేస్తున్నాం. ఏ-గ్రేడ్ మద్దతు ధర క్వింటాకు రూ.2,060, కామన్ ధర రూ.2,040 అందించడంతోపాటు 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్నీ కొనుగోలు చేస్తున్నాం. రైతుల వద్ద ఎంత ధాన్యమున్నా కొనడానికి సిద్ధంగా ఉన్నాం. దళారులను నమ్మి రైతులు మోసపోకూడదని విజ్ఞప్తి.

– జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ గుంటూరు

ఇప్పుడు తేమ సమస్య లేదు



జిల్లాలోని 161 ఆర్బీకేల్లో లక్షా 25 వేల 40 కేజీల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాం. ప్రస్తుతం 10 వేలకుపైగా 75 కేజీల గన్నీ బ్యాగులు రొటేషన్‌లో ఉన్నాయి. రవాణాకు ఎటువంటి ఇబ్బందులూ లేవు. ముఖ్యంగా తేమ సమస్యలూ లేవు. 17 శాతం లోపే ఉంటుంది. ప్రభుత్వం రైతుల కోసం చక్కటి మద్దతు ధర ఇస్తోంది. 37 వేల టన్నులు కొనుగోలు లక్ష్యం కాగా ఎంత వచ్చినా కొంటాం. తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మవద్దని మనవి.

– జి.లక్ష్మి, జిల్లా మేనేజర్, పౌరసరఫరాల సంస్థ, గుంటూరు

39,193 బస్తాల మిర్చి విక్రయం



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 38,437 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 39,193 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.27,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.26,800 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.13,500 నుంచి రూ.26,500 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.11,500 నుంచి రూ.26,200 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,000 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది.

రైలు ఢీకొని కానిస్టేబుల్ మృతి

బాపట్లటౌన్: రైలు ఢీకొని కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన మండలంలోని అప్పికట్ల సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని భర్తిపూడి గ్రామానికి చెందిన పి.సుబ్బారావు (53) పల్నాడు జిల్లా గురజాల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. నెల రోజుల నుంచి మద్యం మత్తులో జోగుతూ విధులకు సక్రమంగా హాజరు కావట్లేదు. ఇంటివద్దనే ఉంటున్నారు. శుక్రవారం అప్పికట్ల సమీపంలో రైల్వే ట్రాక్ దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని మృతి చెందారు. ఇతని భార్య ఆరేళ్ల క్రితమే మృతి చెందారు. సుబ్బారావుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రికార్డు స్థాయిలో ఆర్జిత సేవలు



ఇంద్రకీలాద్రి (విజయవాడపశ్చిమ): పౌర్ణమిని పురస్కరించుకుని దుర్గా మల్లేశ్వరస్వామి వార్లకు నిర్వహించే ఆర్జిత సేవల్లో రికార్డు స్థాయిలో ఉభయ దాతలు హాజరయ్యారు.

దండిగా ఎరువులు

- రబీలో కొరత లేకుండా ప్రభుత్వం కట్టుదిట్ట చర్యలు
- ఆర్‌బీకేలు, సొసైటీల్లో నిల్వలకు ఏర్పాట్లు

కొరిటెపాడు(గుంటూరు): 2022–23 రబీ సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. పంట సాగులో ఏ దశలోనూ ఏ ఒక్క రైతూ ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తోంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎరువుల కోసం రైతులు అష్టకష్టాలు పడ్డారు. సకాలంలో ఎరువులు లభించక ధర్నాలు చేసిన ఘటనలు అనేకం. అప్పట్లో ఎరువుల కొరత వల్ల కల్తీవి అధికమై కర్షకులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా ఎక్కడికక్కడ గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలు, పీఏసీఎస్‌లలో ఎరువుల నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

సేద్య రంగానికి సీఎం అధిక ప్రాధాన్యం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రతి సీజన్‌కు ముందే విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడుతున్నారు. గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఎరువులను అందుబాటులో ఉంచుతున్నారు. రబీ సీజన్‌లో 97,053 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. రబీ సీజన్ ప్రారంభం నాటికి పూర్వ నిల్వలు 25 వేల మెట్రిక్ టన్నులు ఉన్నాయి. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని 249 రైతు భరోసా కేంద్రాలు, సొసైటీల్లో రైతులకు అవసరమైన మేరకు ఎరువులను అందుబాటులో ఉంచేందుకు సిద్ధం చేశారు. ఏపీ మార్క్‌ఫెడ్, టోకు వర్తకులు, చిల్లర వర్తకుల వద్ద కూడా అధిక సంఖ్యలో నిల్వలు ఉన్నాయి. రబీ సీజన్‌లో ప్రధానంగా జొన్న, మొక్కజొన్న, మంచి శనగ, పెసర, మినుము, వరి తదితర పంటలు సాగు చేస్తున్నారు.



ఎరువులు (ఫైల్)

ఆర్‌బీకేల్లో 5వేల మెట్రిక్ టన్నులు

పంటలకు ఎక్కువగా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ 20:20:0.13, 28:28:0, 14:35:14 అవసరం అవుతాయి. ఇవి సుమారు ఐదువేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఆర్‌బీకేల్లో, 4 వేల మెట్రిక్ టన్నులు సొసైటీల్లో అందుబాటులో ఉన్నాయి. మిగిలిన ఎరువుల నిల్వలు ఏపీ మార్క్‌ఫెడ్, టోకు వర్తకులు, చిల్లర వర్తకుల వద్ద ఉన్నాయి. గుంటూరు జిల్లాకు రబీ సీజన్‌లో మొత్తం 97,053 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ప్రస్తుతం 45,056 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా ఇప్పటికే సుమారు 47 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందజేశారు.

సాగు విస్తీర్ణం ఇలా.. (హెక్టార్లలో)	
మొత్తం రబీ సేద్య విస్తీర్ణం	71,624
ఇప్పటివరకు సాగు	20,069

ప్రధాన పంటల వారీగా రబీ సాగు విస్తీర్ణం ఇలా..

పంట	మొత్తం	ఇప్పటివరకు సేద్యం
మొక్కజొన్న	20,514	9,715
మంచి శనగ	10,098	5,444
జొన్న	22,077	2,282
మినుము	6,518	1,339
పెసర	10,323	740
పొగాకు	754	416
వరి	1,082	116
కంది	112	17

ఎరువులు ఇలా.. (మెట్రిక్ టన్నుల్లో)	
రబీకి అవసరమైనవి	97,053
ఇప్పటికే రైతులకు అందించినవి	47,000
అందుబాటులోఉన్నవి	45,056

అవసరమైతే వెంటనే..



జిల్లాలో రబీ సీజన్‌కు ఎరువుల కొరత లేదు. 97,053 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం. ఇప్పటికే 47 వేల మెట్రిక్ టన్నులు రైతులకు అందించాం. మరో 45,056 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయి. ఆర్‌బీకేల ద్వారా రైతులు తమకు కావాల్సిన ఎరువులను బుక్ చేసుకోవచ్చు. ఇంకా సొసైటీలకు కూడా కేటాయించాం. రైతులకు సరిపడా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ఇంకా అవసరమైతే వెంటనే తెప్పిస్తాం.

– నున్నా వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, గుంటూరు

నవోదయలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

చిలకలూరిపేట: జవహర్ నవోదయ విద్యాలయ ఆరోవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహరావు తెలిపారు. విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెంది 2022–23 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాల లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతూ ఉండాలని, విద్యార్థి తల్లిదండ్రులు గుంటూరు జిల్లా నివాసి అయ్యి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థి 01-06-2011 నుంచి 30-04-2013 తేదీ మధ్య జన్మించి ఉండాలని వివరించారు. అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని కోరారు.

వెనకేసుకో..

- పోలీస్‌స్టేషన్లలో అవినీతి దందా
- అధికారులు, సిబ్బందిదీ అదే తీరు
- నోటు ఇస్తేనే.. '41' నోటీసులు జారీ
- కాసులు కురిపిస్తున్న గుట్కా కేసులు
- ఎస్‌ఈబీ దాడులు చేసినా.. స్టేషన్‌లో మామూళ్లు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు



పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): గుంటూరు నగరంలోని పోలీసు సిబ్బంది చెలరేగిపోతున్నారు. ఏడేళ్లలోపు జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల్లో 41 నోటీసులు(స్టేషన్ బెయిల్) జారీ చేయాలన్న అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను తమకు అనుకూలంగా మలుచుకుని చేతివాటం ప్రదర్శిస్తున్నారు. భారీగా వెనకేసుకుంటున్నారు. దీనిపై ఎన్ని ఆరోపణలు వస్తున్నా.. ఉన్నతాధికారులు కనీస చర్యలకు ఉపక్రమించడం లేదు.

ఇవిగో నిదర్శనాలు

- మూడు రోజుల క్రితం పెదకాకాని పీఎస్ పరిధిలో స్టేషన్ బెయిల్ ఇచ్చే పోలీసు ఒకరు నిందితుల వద్ద నుంచి రూ.10 వేలు డిమాండ్ చేశారు.
- కొద్ది రోజుల క్రితం ఈస్ట్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ ఓ యాక్సిడెంట్ కేసులో 41 నోటీసుల జారీకి రూ.పదివేలు అడిగారు.
- ఇటీవల దిశ పీఎస్ పరిధిలో ఒక ఎస్‌ఐ స్థాయి అధికారి 498ఏ కేసులో స్టేషన్ బెయిల్ కోసం భారీగా డబ్బులు డిమాండ్ చేసిన ఘటన కలకలం రేపింది.
- వెస్ట్ సబ్‌డివిజన్ పరిధిలో పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.70 వేలు తీసుకుని నోటీసులు జారీ చేశారని సమాచారం.

గుట్కా కేసులతో కాసుల గలగల

గుట్కా విక్రయాలు పోలీసు అధికారులు, సిబ్బందికి కాసులు కురిపిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం వెస్ట్ సబ్‌డివిజన్ పరిధిలో వ్యాపార సముదాయాలు అధికంగా ఉన్న ఒక స్టేషన్ పరిధిలో ఉదయం వేళలో నిఘా వర్గాలు భారీగా గుట్కాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ కేసులో సరైన విచారణ జరపకుండానే ప్రధాన నిందితుడికి స్టేషన్ బెయిల్ మంజూరు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. 41 నోటీసులు జారీ చేసిన క్రమంలో భారీ ఎత్తున నగదు తీసుకున్నారనే విమర్శలు వినిపించాయి.

- ఆర్టీసీ బస్టాండ్‌కు అతి సమీపంలో ఉండే ఒక పీఎస్ పరిధిలో ఎస్ఈబీ అధికారులు గుట్కా నిల్వలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌లో అప్పగించారు. అయితే ఆ తరువాత ఒక ఎస్‌ఐ స్థాయి అధికారి సదురు వ్యాపారికి ఫోన్‌చేసి స్టేషన్ బెయిల్ కోసం రూ.60వేలు తీసుకున్నారని తెలుస్తోంది. ఎస్‌ఈబీ అధికారులు స్వాధీనం చేసుకుని స్టేషన్‌లో అప్పగించిన కేసుల విషయంలోనూ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఫిర్యాదు చేస్తే చర్యలు



41 నోటీసులు జారీ చేసే అంశంలో అధికారులు, సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తుంటే బాధితులు నేరుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి పాల్పడేవారిని ఉపేక్షించం. స్టేషన్లలో నిందితులను ఇబ్బందులకు గురి చేస్తే.. శాఖాపరమైన చర్యలు చేపడతాం.

– కె.సుప్రజ, అడిషనల్ ఎస్పీ, గుంటూరు జిల్లా

సస్యరక్షణతోనే నల్లతామరకు చెక్

- వ్యవసాయ, ఉద్యాన శాస్త్రవేత్తల బృందం వెల్లడి
- మిరప పంటలో సోకే తామర తెగులుపై క్షేత్రస్థాయి పరిశీలన
- ప్రస్తుత పరిస్థితులపై ఆరా..
- పరిష్కారానికి సూచనలు
- పల్నాడు జిల్లా యడ్లపాడు మండలంలోని మూడు గ్రామాల సందర్శన



మిరప చేలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

యడ్లపాడు: మిరప పంటపై తీవ్ర ప్రభావం చూపుతూ.. రైతులను ఆందోళనకు గురి చేస్తున్న నల్లతామర పురుగు సమూల నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాయి. 2021లోనే శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా తుది పరిశీలన కోసం మరోమారు శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయి పర్యటనకు విచ్చేసింది. బెంగళూరులోని ఐఐహెచ్‌ఆర్, ఎన్‌బీఐఆర్ (నేషనల్ బ్యూరో ఆఫ్ ఇన్‌సెక్టివ్ రిసోర్సెస్) శాస్త్రవేత్తలు శుక్రవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జిల్లా ఉద్యాన అధికారులతో కలిసి యడ్లపాడు మండలం సొలస, యడ్లపాడు, తిమ్మాపురం గ్రామాల్లోని మిరప చేలను సందర్శించారు. స్థానిక రైతులతో కలిసి నల్లతామర ప్రస్తుత పరిస్థితిని గమనించారు. కొన్ని నమూనాలను సేకరించారు. చేలల్లో ఇతర సమస్యల గురించి ఆరా తీశారు. రైతులకు జీవశిలీంద్ర నాశని మందు ప్యాకెట్లను పంపిణీ చేశారు. మందును పిచికారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.

రెండు రాష్ట్రాల్లో రెండోమారు..

నల్లతామర పురుగును రాష్ట్రంలో తొలిగా 2015లోనే బొప్పాయి పంటలో గుర్తించామని, అప్పట్లో ఈ తెగులు వల్ల ఎలాంటి ఇబ్బందులూ లేవని ఐఐహెచ్‌ఆర్ శాస్త్రవేత్త శ్రీధర్ చెప్పారు. ఆ తర్వాత ఇతర పంటలకు నల్లతామర వ్యాప్తి చెందిందని పేర్కొన్నారు. ప్రస్తుతం నల్లతామర పురుగు ఉధృతిని అంచనా వేయడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శాస్త్రవేత్తల బృందం రెండోసారి పర్యటన చేపట్టిందన్నారు.

జీవన శిలీంద్రాలతో నివారణ సాధ్యం

సస్య రక్షణతోపాటు జీవశిలీంద్ర నాశని మందు వాడటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని ఆచార్య ఎన్జీ రంగా వ్యసాయ విశ్వ విద్యాలయం కీటక శాస్త్ర విభాగ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.విశాలాక్షి తెలిపారు. నల్లతామర నివారణకు వచ్చే ఆగస్టులో సమగ్ర సస్యరక్షణ విధానం ప్రకటిస్తామని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త శిరీష తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌బీఐఆర్ శాస్త్రవేత్తలు రచన, వెంకట్రామప్ప, జిల్లా ఉద్యానశాఖ అధికారి బెన్నీ, చిలకలూరిపేట ఉద్యాన అధికారి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, క్రమబద్ధమైన జీవనానికి క్రీడలు దోహదం

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి


కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

పట్నంబజారు: విద్య తర్వాత జీవన గమనాన్ని నిర్దేశించగల శక్తి ఒక్క క్రీడలకు మాత్రమే ఉందని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో శుక్రవారం ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు నూజివీడులో నిర్వహించనున్న మెన్ అండ్ విమెన్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఎంపికైన గుంటూరు జిల్లా బాలికల జట్టుకు శుక్రవారం ఆయన స్పోర్ట్స్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ, క్రమబద్ధమైన జీవనానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి క్రీడారంగం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బాస్కెట్ బాల్ వంటి క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని కూడా పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆటలో గెలవడానికి ఎలా అయితే ఆఖరి నిమిషం వరకు పోటీ పడతారో, జీవితంలో కూడా లక్ష్యాన్ని సాధించే విషయంలో అంతే పట్టుదలగా శ్రమించాలని ఆయన సూచించారు. సీఎం జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ క్రీడారంగంలో సత్తా చాటాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), మోతు కూరి వెంకటరత్నం, బాస్కెట్‌బాల్ కోచ్ షేక్ మగ్బుల్, సీనియర్ క్రీడాకారులు దొడ్డా చంద్రశేఖర్‌రెడ్డి, బొంతు సీతారామిరెడ్డి, పార్టీ నేతలు సోమి కమల్, వాకా సాంబిరెడ్డి, స్టార్ మస్తాన్, సుభాని పాల్గొన్నారు.

ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ రాష్ట్ర పోటీలు ప్రారంభం

గుంటూరు వెస్ట్(క్రీడలు): క్రీడా సాధనకు వయస్సుతో సంబంధం లేదని శాసన మండలి సభ్యుడు లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 40వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ రాష్ట్ర పోటీల్ని శుక్రవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు పదులు దాటిన వయస్సులో వెటరన్ అథ్లెట్స్ యువకుల్లా పోటీల్లో పాల్గొనడం ముచ్చటగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్ని ఏర్పాటు చేసిన అసోసియేషన్ నాయకుల్ని అభినందించారు. ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ రాష్ట్ర అధ్యక్షుడు లాల్ వజీర్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ప్రతిభకనబరచిన అథ్లెట్స్‌ను వచ్చే నెలలో హర్యానాలోని కురుక్షేత్రంలో జరిగే జాతీయ పోటీలకు పంపిస్తామని చెప్పారు. అనంతరం వెటరన్ క్రీడాకారులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి సాంబశివరావు, మద్దిలేటి రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ నజీర్, జాయింట్ సెక్రటరి లేలే షావలి, వై.లక్ష్మి పాల్గొన్నారు.



ఏపీ ఫార్మసీ కౌన్సిల్‌కు విజ్ఞాన్ అధ్యాపకురాలి ఎంపిక

చేబ్రోలు: వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు పులిపాటి సౌజన్య ఏపీ ఫార్మసీ కౌన్సిల్‌లో నామినేటెడ్ మెంబర్‌గా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పీ.శ్రీనివాసబాబు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు. ఫార్మసీ విద్యపై ఆమె పరిశోధనలతో పాటు ప్రచురించిన మ్యాగజైన్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ పదవిలో ఐదు సంవత్సరాల పాటు పనిచేసే అవకాశం ఇచ్చిందని తెలిపారు.

ఆరోగ్యశ్రీ వార్డు తనిఖీ

పెదకాకాని: స్థానిక శంకర కంటి ఆస్పత్రిలోని వార్డును ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ హరేందర్ ప్రసాద్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నెట్‌వర్క్ ఆరోగ్యమిత్రతో మాట్లాడారు. పేషెంట్ అడ్మిషన్, డిశ్చార్జి వివరాల నమోదులో తలెత్తే సాంకేతిక సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.



■ **రైలు కింద పడి వ్యక్తి మృతి**

గురజాల: రైలు కింద పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని పల్లెగుంట రైల్వే ట్రాక్ వద్ద శుక్రవారం సాయంత్రం గుంటూరు-మాచర్ల వెళ్లే ప్యాసింజర్ రైలు కింద పడి పల్లెగుంట గ్రామానికి చెందిన షేక్ మౌలాలి మృతిచెందాడు. మృతుడికి భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. సమాచారం మేరకు మృతుడికి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని సమాచారం.

భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బ్యాంకింగ్ విభాగం)

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020, ఎ.పి. ఫోన్: 0891-2957044, ఇ-మెయిల్: drtvpatnam-dfs@nic.in

ఒ.ఎ.నెం.734/2016 లో ఆర్.పి. నెం.135/2018 మరియు ఒ.ఎ. నెం.608/2016 లో ఆర్.సి. నెం.157/2018

[illegible]

బ్యాంక్ ఆఫ్ ఇండియా, ... బ్రాంచ్, ...సర్టిఫికేట్ హోల్డర్/... [illegible]

M/s. [illegible] ...సర్టిఫికెట్ డెటర్స్ / ప్రతివాదులు

విషయం: ఇ-వేలం అమ్మకం వాయిదా ప్రకటన

[illegible] 734/2016 లో ఆర్.పి. నెం. 135/2018 మరియు ఒ.ఎ. నెం. 608/2016 లో ఆర్.సి. నెం. 157/2018 [illegible] 15-07-2022/[illegible]-08-2022/22-09-2022/19.10.2022/09.11.2022/21.11.2022/08.12.2022 [illegible] https://www.bankeauctions.com [illegible] 30.08.2022 / 23.09.2022 / 21.10.2022 / 14.11.2022 28.11.2022 / 12.12.2022 / 08.01.2023 [illegible] ఇ-వేలం అమ్మకం **20-01-2023 నకు వాయిదా వేయడమైనది** [illegible] 18-01-2023, [illegible] 19-01-2023. [illegible]

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రతో విశాఖపట్నం నందు తేది.04-01-2023 న జారీచేయడమైనది)

([illegible]) రికవరీ ఆఫీసర్-I

ఇండియన్ బ్యాంక్, బ్రాడీపేట బ్రాంచి

పి.బి.నెం.225, డి.నెం.5-37-57, 4/1, బ్రాడీపేట, గుంటూరు-522002.

APPENDIX-IV-A [See Proviso to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

అస్తి పై ఎన్‌కంబరెన్సు	బ్యాంకుకు తెలిసినంత వరకు ఏమీలేవు	
రిజర్వు ధర	ఆస్తి-1: 30,50,000/-	ఆస్తి-2: 75,50,000/-
	ఆస్తి-3: 6,00,000/-	ఆస్తి-4: 9,00,000/-
బయానా మొత్తం	ఆస్తి-1: 3,05,000/-	ఆస్తి-2: 7,55,000/-
	ఆస్తి-3: 60,000/-	ఆస్తి-4: 90,000/-
బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తి-1: 25,000/-	ఆస్తి-2: 25,000/-
	ఆస్తి-3: 10,000/-	ఆస్తి-4: 10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 31.01.2023, సమయం: ఉ။ 10.00 గం။ల నుండి మ။ 02.00 గం။ల వరకు	
ఆస్తి ఐడి నెం.	ఆస్తి-1: IDIB20330430392A	ఆస్తి-2: IDIB20330430392B
	ఆస్తి-3: IDIB20330430392C	ఆస్తి-4: IDIB20330430392D

[illegible] MSTC [illegible] (www.mstcecommerce.com) [illegible] ibapiop@mstcecommerce.com [illegible] ibapifin@mstcecommerce.com [illegible] https://ibapi.in [illegible] https://ibapi.in [illegible] www.mstcecommerce.com [illegible]

తేది: 06-01-2023, ప్రదేశం: బ్రాడీపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

HDFC BANK We understand your world

హెడ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబాయి, మహారాష్ట్ర-400013

రీజనల్ ఆఫీస్ : డోర్.నెం.50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత SBH ఎదురుగా, విశాఖపట్నం-530013.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు అమ్మకం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6) నిబంధనలతో చదవబడు బ్యాంక్‌కు తనఖా పెట్టిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల (రూల్ 9(1) ని చూడండి) అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తము వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తము రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., అధీకృత అధికారిచే తేది.19.07.2022 న లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న బ్యాంకుకు తనఖా పెట్టిన / ధార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికపై తేది.09.02.2023 న విక్రయించబడునని హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి., వారు యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారు(లు) యొక్క రిజర్వు ధర మరియు ధరావత్తు వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి. దిగువ పేర్కొన్న ఆస్తుల విక్రయం వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఇ-వేలం నిర్వహించబడుతుంది.

స్థిరాస్తుల వివరాలు / ఖాతా / మొత్తం బకాయి / ధరావతు మొదలగు వివరములు

బ్రాంచి & ఖాతా పేరు : మెస్సర్స్ హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి, గుంటూరు
మెస్సర్స్ శ్రీ సాయి బాలాజీ కాటన్ ట్రేడర్స్

ఋణగ్రహీత & హామీదారు(లు) / తనఖాదారు(లు) పేర్లు :
1) మెస్సర్స్ శ్రీ సాయి బాలాజీ కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీమతి ధనలక్ష్మి భీమవరపు, డి.నెం.213/ఏఎ & ఎబి, గుంటూరు రోడ్డు, తిమ్మాపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616, ఆంధ్రప్రదేశ్.
2) **శ్రీమతి ధనలక్ష్మి భీమవరపు,** భర్త సుబ్బారావు, డి.నెం.2-404, సాంబశివనగర్, చిలకలూరిపేట, గుంటూరు రోడ్డు, ఆంధ్రప్రదేశ్-522616.
3) **శ్రీ సుబ్బారావు భీమవరపు,** డి.నెం.2-404, సాంబశివనగర్, చిలకలూరిపేట, గుంటూరు రోడ్డు, ఆంధ్రప్రదేశ్-522616.
4) **శ్రీమతి భీమవరపు వెంకాయమ్మ,** డి.నెం.2-404, సాంబశివనగర్, చిలకలూరిపేట, గుంటూరు రోడ్డు, ఆంధ్రప్రదేశ్-522616.
5) **శ్రీమతి భీమవరపు సుమతి,** డి.నెం.2-404, సాంబశివనగర్, చిలకలూరిపేట, గుంటూరు రోడ్డు, ఆంధ్రప్రదేశ్-522616.

రికవరీ కొరకు డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : మెస్సర్స్ శ్రీ సాయి బాలాజీ కాటన్ ట్రేడర్స్ లోన్ ఖాతా యొక్క డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.23.12.2019 నాటికి రూ.4,42,61,625.40 పై (అక్షరాల నాలుగు కోట్ల నలభై రెండు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయల నలభై పైసలు మాత్రమే)

అధీకృత అధికారి యొక్క పేరు / ఫోన్ నెం./ఇ-మెయిల్ ఐ.డి : శ్రీ ఆనంద్ గేదెల / ఫోన్ : 73311 88642 / ఇ-మెయిల్ : anand.gedela@hdfcbank.com

క్ర సం.	స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం
1)	చిలకలూరిపేట-522616, వాటర్‌ట్యాంక్స్ దగ్గర, సాంబశివనగర్ నందు వైడ్ డి.నెం.2-404, డోర్ నెం.2-403/2 (పన్ను), డివిజన్ నెం.(162/2) లోని 96.83 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన ఆస్తి యొక్క యజమాని **శ్రీమతి భీమవరపు ధనలక్ష్మి.** హద్దులు : **తూర్పు** : విన్నమనేని పద్మజ యొక్క ఇంటి గోడ, **దక్షిణం** : మోహనరావు గారికి చెందిన భూమి, **పడమర** : గొర్రెముత్తు లలిత గారికి చెందిన భూమి, **ఉత్తరం** : మున్సిపల్ బజార్.	రూ.52,45,975/- (అక్షరాల యాభై రెండు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)	రూ.5,24,598/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
2)	చిలకలూరిపేట-522619, గన్నపారం గ్రామం, నాదెండ్ల మండలం, నందు డి.నెం.8-307 దగ్గర, సర్వే నెం.503 వద్ద గల 121.53 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన ఆస్తి (ఖాళీ స్థలం) యొక్క యజమాని **శ్రీ భీమవరపు సుబ్బారావు.** దస్తావేజు నెం.1240/10 ప్రకారం హద్దులు : **తూర్పు** : కొండవీటి లక్ష్మి నారాయణ గారికి చెందిన భూమి, **దక్షిణం** : 22 లింకులు వెడల్పు బజార్, **పడమర** : కొండవీటి సాంబశివరావు గారికి చెందిన భూమి, **ఉత్తరం** : భీమవరపు సుబ్బారావు గారికి చెందిన భూమి. దస్తావేజు నెం.1241/10 ప్రకారం హద్దులు : **తూర్పు** : కొండవీటి లక్ష్మి నారాయణ గారికి చెందిన భూమి, **దక్షిణం** : భీమవరపు సుబ్బారావు గారికి చెందిన భూమి, **పడమర** : కొండవీటి సాంబశివరావు గారికి చెందిన భూమి, **ఉత్తరం** : బజార్.	రూ.19,44,000/- (అక్షరాల పంతొమ్మిది లక్షల నలభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)	రూ.1,94,400/- (అక్షరాల ఒక లక్ష తొంభై నాలుగు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
3)	చీరాల, కోర్టు దగ్గర, కుందేరు ఒడ్డు ఏరియా, ఎ.ఆర్. మున్సిపల్ హై స్కూల్ దగ్గర, సర్వే నెం.282/4.10, టి.ఎస్.నెం.244/4.10 డి.నెం.8-19-16 వద్ద గల 2541 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన ఆస్తి (ఖాళీ స్థలం) యొక్క యజమాని **శ్రీమతి భీమవరపు సుమతి.** హద్దులు : **తూర్పు** : కుందేరు భూమికి సర్దుబాటు చేయబడిన డొంక, **దక్షిణం** : రామనాథం ఆదినారాయణ మరియు ఇతరులకు చెందిన భూమి, **పడమర** : సర్కారి భూమి, **ఉత్తరం** : కొవ్వులు ప్రేమయ్య గారికి చెందిన భూమి.	రూ.1,65,16,500/- (అక్షరాల ఒక కోటి అరవై ఐదు లక్షల పదహారు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	రూ.16,51,650/- (అక్షరాల పదహారు లక్షల యాభై ఒక్క వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రమే)	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
4)	చిలకలూరిపేట-522619, నాదెండ్ల ధనలక్ష్మి ఇండస్ట్రీస్, ఆయిల్ మిల్స్ ఎదురుగా, డి.నెం.543/ఏ-1 వద్ద గల 0.85 సెంట్లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన ఆస్తి (ఖాళీ స్థలం) యొక్క యజమాని **శ్రీమతి భీమవరపు ధనలక్ష్మి.** హద్దులు : **తూర్పు** : సర్కారు డొంక, **దక్షిణం** : కృష్ణ చైతన్య స్పిన్నర్స్ వారికి చెందిన భూమి, **పడమర** : కృష్ణ చైతన్య స్పిన్నర్స్ వారికి చెందిన భూమి, **ఉత్తరం** : తులం సుబ్బారావు, తులం సరోజిని మరియు ఇతరులకు చెందిన భూమి.	రూ.63,75,000/- (అక్షరాల అరవై మూడు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ.6,37,500/- (అక్షరాల ఆరు లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
5)	చిలకలూరిపేట-522626, బొప్పూడి గ్రామం, ఆంజనేయస్వామి గుడి వెనుక, డి.నెం.469/ఎ వద్ద గల 0.30 సెంట్లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన ఆస్తి (ఖాళీ స్థలం) యొక్క యజమాని **శ్రీమతి భీమవరపు వెంకాయమ్మ** హద్దులు : **తూర్పు** : శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వారికి చెందిన భూమి, **దక్షిణం** : గవర్నమెంట్ డొంక, **పడమర** : గుంటు పద్మావతి గారికి చెందిన భూమి, **ఉత్తరం** : గుంటు జనార్ధన రావు గారికి చెందిన భూమి.	రూ.45,00,000/- (అక్షరాల నలభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.4,50,000/- (అక్షరాల నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది & సమయం : 09.02.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 5 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

బిడ్స్ సమర్పించుటకు ఆఖరి తేది : 06.02.2023, సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ కొరకు తేది మరియు సమయం : 03.02.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల లోపు

నియమ & నిబంధనలు

1) పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆహ్వానించుచున్నారు.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ ఇ.ఎమ్.డి. వివరములు మరియు దస్తావేజులను వెబ్‌పోర్టల్ : https://www.bankeauctions.com ద్వారా సమర్పించాలి. (https://www.bankeauctions.com లో పేరు నమోదు చేసుకోవడం ద్వారా వినియోగదారుడు ఐడి & పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐ.డి & పాస్‌వర్డ్. ఇ.ఎమ్.డి. ఈ క్రింది ఖాతాలో NEFT / RTGS ద్వారా చెల్లించబడును. ఖాతా నెం. 57500000904261, ఖాతా పేరు : DFSO ట్రాన్సిటరీ ఖాతా, లబ్ధిదారుని పేరు : హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్, IFSC CODE: HDFC0000240 లేదా HDFC కి అనుకూలంగా డ్రా చేయబడిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఖాతా నెం.57500000904261 పైన పట్టికలో పేర్కొన్న తేదీలలో లేదా అంతకంటే ముందు సా॥ 04.00 గం॥లలోగా చెల్లు ఇ.ఎమ్.డి.మొత్తం అంగీకరించబడునని దయచేసి గమనించగలరు.
3) అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తి పై బ్యాంకుల రికార్డు ప్రకారం ఆస్తి పన్నులు, సొసైటీ బకాయిలు మొదలైన చట్టబద్ధమైన బకాయిలకు ఎటువంటి భారం లేదు. ప్రస్తుతం / గత / భవిష్యత్తులో బకాయి ఉన్న చట్టబద్ధమైన బకాయిలు / భారాలు / పన్ను బకాయిలు / విద్యుత్/ బకాయిలు / ఆస్తి పన్ను ఏదైనా ఉన్నచో వాటికి బ్యాంక్ బాధ్యత వహించదు. ఉద్దేశించిన బిడ్డర్లు యొక్క భారాలు, ఆస్తి / ఐఎస్‌ల టైటిల్ & తమను తాము తనిఖీ చేసుకోవడం & సంతృప్తి చెందడం గురించి వారి స్వంత విచారణ చేయాలి. పైన పేర్కొన్న తేదీ మరియు సమయములలో ఖచ్చితంగా ఆస్తిని తనిఖీ చేయవచ్చును.
4) ఇ.ఎమ్.డి. ని డిపాజిట్ చేసిన మరియు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ని రూపొందించడంలో డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో ఇ-బిడ్డింగ్ ప్రాసెస్‌పై శిక్షణ ఇవ్వడంలో సహాయం అవసరమై ఉద్దేశించిన బిడ్డర్లు మా సర్వీస్ ప్రొవైడర్ **M/s. C1 India Pvt Ltd.,** చిరునామా : ప్లాట్ నెం.301, గల్ఫ్ పెట్రో కెమ్ భవనం, ఉద్యోగ్ విహార్, ఫేస్-2, గుర్గాన్. హెల్ప్‌లైన్ నెం.0124-4302020/21/22/23/24, శ్రీ ధరణీ కృష్ణ, మొబైల్ నెం.99481 82222, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com మరియు ఏదైనా ఆస్తి సంబంధిత సమాచారం కొరకు కార్యాలయ పనిదినములలో (ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల వరకు) పైన పేర్కొన్న విధంగా అధీకృత అధికారిని సంప్రదించవచ్చును.
5) అత్యధిక బిడ్ హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్ ఆమోదానికి లోబడి ఉంటుంది. అధీకృత అధికారి స్వీకరించినవన్నీ లేదా ఏదైనా ఆఫర్‌లు / బిడ్‌లను అంగీకరించే / తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు లేదా ఎలాంటి కారణాలు చూపకుండా వేలం / విక్రయాన్ని రద్దు చేయవచ్చు. అతని నిర్ణయం అంతిమమైనది & కట్టుబడి ఉంటుంది.

గమనిక : తేది.30.11.2022 న ఇప్పటికే జారీ చేయబడిన రూల్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధన 8(6) జారీ చేసిన ప్రకటన

నియమ నిబంధనలు మరియు షరతుల కొరకు దయచేసి మా వెబ్‌సైట్ : www.hdfcbank.com and www.bankeauctions.com)

తేది : 06.01.2023, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు లిమిటెడ్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Spot Admissions in to M.Com, MA English & MA Social Work, with No Late Fee 06/01, with Late Fee 10/01, PLNM Degree College ✆ 9177408565, Last Chance

■ ఆంధ్రా, SV యూనివర్శిటీ నుండి ఇంటర్ పాసైనవారు 3సం॥రాల BSc, BCom, BA డిగ్రీ లనుపొందుటకై సంప్ర॥ శ్రీ సత్యసూర్య కాలేజీ 4/18, బ్రాడీపేట, గుంటూరు ✆9346446079

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ ఫీజు, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt✆8008145999

TUTION

■ 10th, Inter పాస్ గ్యారంటీ లేదా ఫీజు వాపస్, CBSE / ICSE / STATE / ISC, Sree Jaya Tution Point. 7780444132, 7799202629

REAL ESTATE

■ 8-01-23 ఓపెనింగ్ ఆఫర్, సం॥ 20 వేలు కౌలు 10సం॥ & 100అ తారు రోడ్డు ఫేస్ 1064 గ॥ ఫ్రీ. ఎకరం, 1/2 ఎకరం ఎర్రచందనం చెట్లపై కోట్ల ఆదాయం. 8801803689

■ గుంటూరు సిటీ పెద్ద పలకలూరు. సాయి భారతి (MOURYA) లో 343Sqyds, 40ft రోడ్ ఫేసింగ్, E/F ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: M.S రెడ్డి. 9849855599

FLAT FOR SALE

■ గుంటూరు శ్యామలానగర్ 2/1 నందు నూతనంగా నిర్మించిన 3BHK (2007Sft) ఈస్ట్&వెస్ట్ ఫేసింగ్ గల ఫ్లాట్లు అమ్మకమునకు కలవు ✆9110818196, 7893957391

■ రెడీ టు ఆక్యుపై, గుంటూరు గోరంట్ల ఇన్నర్ రింగ్ రోడ్డులో 1BHK, 2BHK, 3BHK ఫ్లాట్స్ కలవు. సంక్రాంతి శుభాకాంక్షలతో స్పెషల్ ఆఫర్ కలదు. 9394101817, 9866030052

HOUSE FOR SALE

■ నరసరావుపేట కలెక్టర్ ఆఫీసుకు అతి దగ్గరలో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని ఉన్న ఎక్సైజ్ DTCP అప్రూవ్డ్ లేఅవుట్ (LP No 29/2022/G) KK గ్రీన్‌సిటీ నందు 4సెంట్లలో 13 యూనిట్ల కట్టుబడితో ఇండిపెండెంట్ ఇల్లు కేవలం 32 లక్షలలో అమ్మకానికి కలవు. కాల్: 7036661159

TOLET

■ 11,000/- Rent 3BHK Flats (1700Sft) Cup Boards car Parking all amenites Tenali Road Flyover, Mangalagiri Employees only. Cont: 9618258119

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999

WANTED

■ టీవర్క్స్ ఎడ్యుకేషన్ నందు పనిచేయుటకు ఒక మార్కెటింగ్ మేనేజర్ కావలెను. Qul: డిగ్రీ & MBA. శాలరీ : 15k to 20k. లక్ష్మీపురం, గుంటూరు. 9866849903

■ ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీలలో 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉన్న వారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీసు వర్క్. 9963255441

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194

■ గుంటూరు సిటీలో హౌస్ వైరింగ్ చేయుటకు & హోమ్ అప్లయన్సెస్ రిపేరు చేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. 9704959836, 7032221774

■ ప్రముఖ కాలేజీ నందు వాచ్‌మెన్‌గా పని చేయుటకు భార్య భర్తలు కావలెను. వసతి కల్పించబడును. జీతం పనిని బట్టి 10,000 నుండి 12,000/- వరకు ఇవ్వబడును. 8008556088

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ నిరుద్యోగ యువతి యువకులకు Hydలో అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశములు కలవు. అ: 10th, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మంచి జీతం+ PF,ESI సంప్ర॥ 9493881531, 9032881531

■ గుంటూరు, సత్తెనపల్లి, నరసరావుపేట, వినుకొండ బాపట్ల, చీరాల, తెనాలి ఏరియాలలో ప్రముఖ సంస్థలో ప్రమోటర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్టులు, M/F కావలెను.మంచిజీతం✆7386866833,9290399939

■ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ నందు పనిచేయుటకు లేడీ హౌస్ కీపర్స్/వాష్‌రూమ్ క్లీనర్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం. సంప్ర॥ సాయిబాబారోడ్, గుంటూరు✆9492730433

■ గుంటూరు, కొరిటిపాడు ప్రముఖ ఎడ్యుకేషన్ సర్వీస్ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 10,000+ఇన్సెంటివ్స్. Qul: ఏదైనడిగ్రీ✆7569995555, 8374824333

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ అగ్రి సొల్యూషన్స్ కంపెనీలో పనిచేయుటకు స్టాక్ ఇన్‌ఛార్జ్ కావలెను. అకౌంట్స్‌పై అవగాహన కలవారికి ప్రాధాన్యత. జీ: 10,000/- 12000/- 7799544555, 8897368866

■ తేజ మీడియా నందు పనిచేయుటకు Good Lookingలేడీమేనేజర్,యాంకర్స్‌కావలెను.కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి ✆7382472349, e-mail:tejamedia.hr@gmail.com

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు సత్తెనపల్లి, మంగళగిరి, గుంటూరు, దాసరిపాలెంలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 9866618811, 8866618877

■ ఆభరణ జ్యూయలర్స్ గుంటూరు నందు రికార్డ్ అసిస్టెంట్స్ ఎక్సెల్ షీట్ ఆపరేటర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, టాలి ఆన్‌లైన్ డేటా వర్క్ కావలెను. వయస్సు25-30సం॥.6309184777,9491886162

■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 నుంచి 20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:6301728311

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ Wanted Qualified & Experienced Teachers for Pre, Primary to High School Classes all Subjects Send your Resume by whatsup. 9391129999 / 8885399953. Interview & Demo. 9-01-23 from 9.30am to 5.00pm. Amaravathi School, Tadepalli

■ ఇంపోర్టెడ్ డ్రై ఫ్రూట్స్ & నట్స్ హోల్‌సేల్ & రిటైల్‌గా మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. మంచి జీతం+కమీషన్. 9892291808

■ GNT కాకాని రోడ్+బ్రాడీపేటలో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్+ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. P/T, F/T నో టార్గెట్స్, స్పాట్ జాయినింగ్, టైమ్:9am-6pm. 7287821439, 8297782714

■ నరసరావుపేటలోని Raymond Shop నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ మరియు టైలర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్: 93939 31193

■ ప్రముఖ సంస్థలో GNT & Chపేటలో పని చేయుటకు M/F కావలెను. Q:7th- డిగ్రీ (P/F) వ:18-30సం॥, జీతం: 12000-30000. ఫోన్ 8074888578, 9398093511, 9030863434

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కంపెనీలో 4 సం॥ Tally లో Accounts అనుభవం గల అకౌంటెంట్ కావలెను. జీతం అనుభవం బట్టి ఇవ్వబడును. 8977244736, 9490157852

■ తెనాలిలోని శ్రీ చక్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు 3-5 ఏళ్ళ అనుభవం కలిగిన G.N.M & B.Sc నర్సింగ్ స్టాఫ్ మరియు ఆర్థోపెడిక్ థియేటర్ అనుభవం కలిగిన OT టెక్నీషియన్ కావలెను. 8500188108, 9550801419

■ గుంటూరులో హాస్పిటల్ నందు ANM, GNM, MPHW, నర్సింగ్‌స్టాఫ్ (M/F) కావలెను. లేడీ రిసెప్షనిస్ట్ 8, 10th పాస్ అయిన వార్డ్ బాయ్స్ కావలెను. ఫోన్: 9963287870

■ నెహ్రూనగర్ నందు గల మా సంస్థ శ్రీబాలాజీ హోంనీడ్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. Qual: 7th+, Sal:8000 +ఇన్సెంటివ్స్. 8179243779

■ గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం గల ల్యాబ్ టెక్నిషియన్స్ కావలెను. ఫోన్ : 9908338379

■ గుంటూరు+ విజయవాడలోని ఇళ్ళలో &హాస్పిటల్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. మరియు ANM, GNM నర్సులు కావలెను. జీ:13000-18000. భోజనం,రూమ్‌ఫ్రీ✆8977720028, 9392442511

■ వడ్డేశ్వరం, తాడేపల్లిలోని ప్రముఖ యూనివర్శిటీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూంఫ్రీ. జీ:11500 PF+ESI ✆6304289551, 8554081057, 9100097782, 9100096930

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F). ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి. 9063269246.

■ Wanted Hindi, English & Social Teachers for V -X E.M. Salary Negotiable free Boarding, Lodging. Cont. Paparao High School, K.Uppala Padu, (Near Tangutur) Prakasam (Dt). ✆ 99490 96381, 85008 57944

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899

■ మా తాడేపల్లి బ్రాంచ్ నందు పనిచేయుటకు సూపర్వైజర్ (ఇంటర్), వర్కర్లు (టెన్త్) వెంటనే కావలెను. జాకీ షోరూమ్ ప్రక్కన, మణిపాల్ హాస్పిటల్ దగ్గర, తాడేపల్లి. ✆ 83670 33999

■ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సూపర్వైజర్స్ హౌస్ కీపింగ్ సూపర్వైజర్స్, సెక్యూరిటి సూపర్వైజర్స్ లోడర్స్, సెక్యూరిటి గార్డ్స్ కావలెను. జీతం: 21K to 30K. రూం+మీల్స్ ఫ్రీ. Q: 5th to డిగ్రీ.9160675049.

■ కావేరి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నందు మీఇంటి వద్దనే ఉండి పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: 13-18 వేలు, Ph: 8276971388, 8276055797

■ ప్రకాశం, పులపాడు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (జీతం : 12000/-) మరియు సూపర్‌వైజర్స్ (జీతం : 15,000/-) కావలెను. ఉచిత వసతి మరియు భోజనసౌకర్యం, PF, ESI సౌకర్యం కలదు. ✆ : 85004 98115, 99129 37996

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 97034 67843 97030 13015 92904 02000

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.